**:: "శ్రీమద్రామాయణం – బా ల కా ం డ – సకలసంపత్ప్రదం" ::**

**:: రచన : – భద్రాచల శ్రీరామదాసు గారి కీర్తన – 20.10.2022 ::**

**:: వేణుగానం :– డా॥ ఏ. శబరి గిరీష్ బృందం, అధ్యాపకులు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల ::**

**01.** పల్లవి : ఓ రామ ! నీ నామ మేమి రుచిరా । శ్రీరామ ! నీ నామమెంత రుచిరా । రామ ॥
ఓ రామ ! నీ నామ మేమి రుచిరా । శ్రీరామ ! నీ నామమెంత రుచిరా । రామ ॥
॥ ఓ రామ ॥

**02.** చరణం : మధురసముల కంటే । దధి ఘృతముల కంటే । అతిరసమగు నామం ఏమి రుచిరా ।
నవరస పరమాన్న నవనీతముల కంటే । అధికమౌ నీ నామమేమి రుచిరా । రామ ॥
॥ ఓ రామ ॥

**03.** చరణం : ద్రాక్ష ఫలము కన్నా । నిక్షు రసము కన్నా । పక్షివాహ నీ నామం ఏమి రుచిరా ।
అంజన తనయ హృత్కంజ దళము నందు రంజిల్లు నీ నామం ఏమి రుచిరా । రామ ॥
॥ ఓ రామ ॥

**04.** చరణం : సదాశివుడు మది సదా భజించేది । సదానంద నామం ఏమి రుచిరా । రామ ।
సారము లేని సంసారమునకు । సంతారకమగు నామం మేమి రుచిరా । రామ ॥
॥ ఓ రామ ॥

**05.** చరణం : కదలి ఖర్జూర ఫల రసముల కధికము । పతిత పావన నామం ఏమి రుచిరా । రామ ।
తుంబురు నారదులు దంబుమీరగ । గానంబు జేసేడి నామం ఏమి రుచిరా ॥
॥ ఓ రామ ॥

**06.** చరణం : రామ । భద్రాచల రామదాసుని నేలిన । నీ నామం ఏమి రుచిరా । రామ ।
ఎంత రుచిరా రామ ... రామ ... ఏమి రుచిరా ॥ ఎంత రుచిరా । ఏమి రుచిరా ॥
॥ ఓ రామ ॥